క్లుప్తంగా

స్త్రీ నిధి రుణాల రికవరీలో ప్రథమ స్థానం



బీబీపేట: జిల్లాలో స్త్రీ నిధి రుణాల మంజూరు, రికవరిలో బీబీపేట మండల ఐకేపీకి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కింది. మహిళా దినోత్సవం సందర్భంగా కామారెడ్డిలో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎంపీ బీబీ పాటిల్, కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా ఏపీఎం బాలపోచయ్య, సిబ్బంది అవార్డును అందుకున్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

మద్నూర్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంస్థ ఈడీ దయానంద్ సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం బ్యాంకర్లు, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. 2020–21 ఏడాదికి ప్రభుత్వం ప్రకటించిన రుణాల కోసం వచ్చిన దరఖాస్తుదారులను పరిశీలించి అర్హులైన 102 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీశ్వర్‌గౌడ్, మండలంలోని పలు బ్యాంకులకు చెందిన మేనేజర్లు పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవం



నాగిరెడ్డిపేట: మండలంలోని బోల్లారం హైస్కూల్‌లో బుధవారం స్వయంపాలన దినోత్సవం సందర్భంగా పదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. విద్యార్థులు డీఈవో, హెచ్‌ఎం, పీఈటీలుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు హెచ్‌ఎం శివకుమార్ బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పీఈటీ నరేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు వీరేంద్ర, కుమార్, ప్రసన్న, దశరథ్, మహేష్, రవి పాల్గొన్నారు.

వేతనాల కోసం విధుల బహిష్కరణ



బాన్సువాడ టౌన్: బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మున్సిపల్ కార్మికులు విధులను బహిష్కరించారు. ఉదయం మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన కార్మికులు వేతనాల చెల్లింపుపై మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కమిషనర్ రమేష్‌ను ప్రశ్నించడంతో రెండు రోజుల్లో చెల్లిస్తామని వారు హామీ ఇచ్చారు. అయితే గతంలో కూడా పలుమార్లు హామీ ఇచ్చినా వేతనాలు మాత్రం చెల్లించలేదని గుర్తు చేశారు. రెచ్చగొట్టే పని చేయవద్దని చైర్మన్ పేర్కొనడంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధులను బహిష్కరించారు. అయితే స్థానిక నాయకులు జోక్యం చేసుకుని వేతనాలు చెల్లించడంతో తిరిగి విధులకు హాజరవుతున్నట్లు కార్మికులు ప్రకటించారు.

క్రీడాప్రాంగణానికి స్థలం ఎంపిక



మాచారెడ్డి: మండలంలోని గన్‌పూర్(ఎం) గ్రామంలో క్రీడా ప్రాంగణంతో పాటు సమీకృత గొర్రెలు, మేకల షెడ్ల ఏర్పాటు కోసం స్థలాలను బుధవారం ఎంపీడీవో బాలక్రిష్ణ పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో నాగరాజు, ఏపీవో సాయిబాబా, ఈసీ మహేష్, టీఏ సంతోష్, ఉప సర్పంచ్ మల్లేశ్ యాదవ్, స్థానికులు దయాకర్‌రావ్, మల్లేశ్, దేవయ్య, ఎల్లయ్య, పర్శరాములు ఉన్నారు.

శానిటరీ న్యాప్‌కిన్ల పంపిణీ

కామారెడ్డి టౌన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలికలకు శానిటరీ న్యాప్‌కిన్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు సిరిగాద లక్ష్మీనర్సింలు, కార్యదర్శి పోలబోయిన సత్యం, తోర్నాల సుధాకర్, నాగభూషణం, బాలకిషన్, నంగునూరి కాశీనాథం, హస్టల్ వార్డెన్ డి.సరిత తదితరులు పాల్గొన్నారు.

మహిళల పాత్ర అమోఘం

- కల్యాణలక్ష్మి పథకంతో బాల్య వివాహాలకు అడ్డుకట్ట
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్
- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సాక్షి, నెట్‌వర్క్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులను సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఎల్లారెడ్డి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ సృష్టికి మూలమైన స్త్రీలను గౌరవించాలని సూచించారు. సమాజంలో మహిళల పాత్ర అమోఘమైందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. వారి కోసం ఆరోగ్య లక్ష్మి, న్యూట్రిషన్ కిట్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. కల్యాణలక్ష్మితో బాల్య వివాహాలను అరికట్టినట్లు తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులకు, అంగన్‌వాడి సిబ్బందికి కానుకగా ఆయన చీరలను పంపిణీ చేశారు. బాన్సువాడలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, కమిషనర్ రమేష్‌లు వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. హైదరాబాద్‌లో స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి దంపతులను తాడ్కోల్ గ్రామస్తులు సన్మానించారు. మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని నాగిరెడ్డిపేట సర్పంచ్ కిచ్చయ్యగారి సునీతరెడ్డి సూచించారు.



భిక్కనూరులో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహిళలు



ఎల్లారెడ్డిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేందర్



నాగిరెడ్డిపేటలో ఎంపీపీ రాజ్‌దాస్ ఆధ్వర్యంలో..



లింగంపేట మండలం పెద్ద తండాలో..



సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో..



బీబీపేట పోలీస్ స్టేషన్‌లో..



కామారెడ్డి మార్కెట్‌లో..



కామారెడ్డిలో..



తాడ్వాయి మండలం కృష్ణాజివాడిలో..



తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో..



నిజాంసాగర్ మండలం మల్లూర్ తండాలో..



కామారెడ్డిలో వశిష్ట డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో..



కామారెడ్డిలో బీజేపీ ఆధ్వర్యంలో..



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి.రాజేశ్వర్ ఆధ్వర్యంలో..



దోమకొండ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో..



కామారెడ్డిలోని ఆర్‌కే డిగ్రీ కళాశాలలో..



నిజాంసాగర్ మండలం మల్లూర్‌లో..



జుక్కల్ కస్తూర్బా స్కూల్‌లో..



బీర్కూర్‌లో మహిళలకు సన్మానం..



హైదరాబాద్‌లో స్పీకర్ దంపతులకు సన్మానం..



మద్నూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో..



దోంగ్లీలోని పీహెచ్‌సీలో..



పెద్దకొడప్‌గల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో..



బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగ గంగాధర్ ఆధ్వర్యంలో..

వ్యాయామంతో వైకల్యం దూరం

పిట్లం: మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో పలువురి దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపిస్ట్ విశాలాక్షి ఫిజియోథెరపి చేయించారు. ఇంటి వద్ద రోజూ వ్యాయామాలు చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆమె సూచించారు. అనంతరం మహిళ దినోత్సవం సందర్భంగా ఫిజియోథెరపిస్ట్ విశాలాక్షిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గణేష్ రావ్, ఉపాధ్యాయులు కమల్ కిషోర్, గంగాధర్ తదితరలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: ఫిజియోథెరపితో అంగవైకల్యం దూరమవుతుందని ఫిజియోథెరపిస్ట్ అరుణ్ అన్నారు. స్థానిక భవిత కార్యాలయంలో బుధవారం దివ్యాంగులైన పలువురు చిన్నారులకు వ్యాయామాలు చేయించారు. కార్యక్రమంలో భవిత సిబ్బంది వెంకటేశం, శివకుమార్ తదితరులు ఉన్నారు.



పిట్లంలో చికిత్స చేస్తున్న ఫిజియోథెరపిస్ట్

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

పెద్దకొడప్‌గల్: మండలంలోని చావుని తండా, విఠల్ వాడి తండాలలో సిమెంట్ రోడ్డు పనులను సర్పంచ్ నానక్‌రాం బుధవారం ప్రారంభించారు. పనులు నాణ్యత లోపించకూడదని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు మోహన్ లాల్, జైరాం, పంచాయితీ కార్యదర్శి సాయి బాబ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్: డోంగ్లీ మండలంలోని మదన్‌హిప్పర్గాలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ రాజుపటేల్ ప్రారంభించారు. గ్రామంలో దశల వారీగా సమస్యలను పరిష్కరించి ఆదర్శంగా నిలుస్తామని పేర్కొన్నారు.



పెద్దకొడప్‌గల్ మండలం చావుని తండాలో పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజేందర్



దోంగ్లీ మండలం మదన్‌హిప్పర్గాలో సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ రాజు పటేల్

నర్సరీ పరిశీలన

పిట్లం: మండలంలోని కారేగాం పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలను గ్రామ పంచాయితీ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ బుధవారం పరిశీలించారు.

ఉపాధి పనులపై అవగాహన

నిజాంసాగర్: మండలంలోని కొమలంచ, తున్కిపల్లి గ్రామాల్లో ఉపాధి పనులపై బుధవారం ఏపీవో శ్రీనివాస్ కూలీలకు అవగాహన కల్పించారు. నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలన ఇసూచించారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ బాల్‌సింగ్, కూలీలు పాల్గొన్నారు.

రామాలయంలో హోమం



రుద్రూర్: మండల కేంద్రంలోని సీతా రామాలయ పునః నిర్మాణం కోసం బుధవారం హోమం, సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయాన్ని జీర్ణోద్ధరణ, పునఃనిర్మాణానికి 18న భూమిపూజ చేయనున్నారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆలయ అభివృద్ధి కోసం రూ.40 లక్షల మంజూరు చేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

సమాచారం..

నేడు మండల సమావేశం

భిక్కనూరు: మండల సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఎంపీపీ గాలిరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అనంత్‌రావు తెలిపారు. సభ్యులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

13న లింగంపేటలో..

లింగంపేట: మండల సమావేశం 13న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. సభ్యులు, అధికారులు హాజరై సమస్యలపై చర్చించాలని కోరారు.

గుడిసెలను దహనం చేసిన వారిపై చర్యలేవీ?



భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి గ్రామంలో పేదలు నివాసం ఉంటున్న గుడిసెలను దహనం చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన జంగంపల్లిలో గుడిసెలను దహనం చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. పోలీసులు వెంటనే స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కార్మిక సంఘం నేతలు గంగామణి, ఎల్లవ్వ వీరయ్య, బాల్‌రాజు, అర్జున్, బాబు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆసరా



రాజంపేట: ఆప్త మిత్రుడిని కోల్పోయిన ఆటో యూనియన్ సభ్యులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఆటో నిర్వాహకుడు ముఖిరే అదిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. ముగ్గురు పిల్లలున్న బాధిత కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురౌతున్నారని భావించిన ఆటో యూనియన్ సభ్యులు విరాళాల రూపంలో సేకరించిన రూ. 3 లక్షల విలువ చేసే చెక్కును ఎస్సై రాజు, సర్పంచు బీరయ్య సమక్షంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి నర్సాగౌడ్, మాజీ ఎంపీపీ నీరడి శంకర్, మాజీ సర్పంచ్ యాదవ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విప్‌ను కలిసిన పాస్టర్ల కమిటీ సభ్యులు

కామారెడ్డి టౌన్: ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌ను కామారెడ్డి పాస్టర్ల కమిటీ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కార్యవర్గ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మోజేష్ మనోహర్, ఉపాధ్యక్షుడు సాప శ్రీనివాస్, ట్రెజరర్ డేవిడ్ లివింగ్‌సన్, జాయింట్ సెక్రటరీ కృపాకర్, లీగల్ అడ్వయిజర్ స్టీవెన్ రాజ్, నాయకులు సుందర్‌రావు, ఐజయ్య, ఏసుస్వామి తదితరులు పాల్గొన్నారు.



విప్ గంప గోవర్ధన్‌ను సన్మానిస్తున్న పాస్టర్లు

ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేయాలి

రామారెడ్డి: చట్టాలపై గౌరవం ఉంటే లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఎం కేసీఆర్ కుమార్తె కవిత ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని పోసానిపేట సర్పంచ్, కాంగ్రెస్ నేత మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పోసానిపేటలో మీడియాతో మాట్లాడుతూ కవిత తెలంగాణ పరువు తీసిందని, తెలంగాణ ప్రజలకు బహిరంగా క్షమాపణ చేప్పాలని కోరారు.

ఆధ్యాత్మికం

ఘనంగా దర్గా ఉర్సు



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలో హజ్రత్ సయ్యద్ షా అబ్బాస్ షావాలీ దర్గా ఉర్సు ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముతవల్లి బాబర్ ఇంటి నుంచి దర్గాలో సమర్పించేందుకు చందన్‌ను తీసుకుని తహసీల్దార్ కార్యాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడ ప్రత్యేక ప్రార్థనల అనంతరం దర్గాలో చందన్‌ను సమర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గయాజుద్దీన్, ఖాదర్ తదితరులు ఉన్నారు.

ముగిసిన విఠలేశ్వరుడి సప్తాహం



ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని వెల్లుట్ల గ్రామంలో బుధవారం విఠలేశ్వరుడి ఆలయంలో సప్తాహ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలశాలలో మహిళలు గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, అంజయ్య మహరాజ్‌లు, సర్పంచ్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.